# అరబీ అక్షరాల ఉచ్చారణ అభ్యాసం

**భాగం** 1 **2** 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18

## అరబీ హ్రస్వాచ్చు చిహ్నాల సమీక్ష

- అరబీ భాషలో మూడు హ్రస్వాచ్చు చిహ్నాలు ఉన్నాయి. (వీటిని అరబీలో 'హరకాత్' అంటారు) ఇన్షా అల్లాహ్ (అల్లాహ్ అనుజ్ఞతో) మనం రాబోయే పాఠాలలో దీర్ఘాచ్చు చిహ్నాల గురించి నేర్చుకుంటాము. తెలుగు భాషలో మాదిరిగా హ్రస్వాచ్చు చిహ్నాలు అక్షరానికి శబ్దాన్నిస్తాయి. ఎలాగైతే తెలుగులో అచ్చులు లేకుండా పదం ఏర్పడదో, అరబీ భాషలో కూడా అచ్చుల వాడకం లేకుండా ఏ పదమూ ఏర్పడదు.

- అల్లాహ్ అనుజ్ఞతో మేము అరబీభాషలోని మూడు అచ్చు గుర్తులను చర్చించుదాము. క్రింది ఉదాహరణగా **/దాల్ - د/** అనే అక్షరాన్ని చూపినట్లుగా అచ్చు గుర్తులు అక్షరం పైన గాని, లేదా అక్షరం క్రింద గాని వ్రాయబడతాయి. అచ్చు గుర్తులు అక్షరం పై ఎక్కడ వ్రాయాలనే అవగాహన మీకివ్వడానికి ఇక్కడ **/దాల్ - د/** అక్షరాన్ని వాడటం జరిగినది.

**'ఒంటి' అచ్చు చిహ్నాలు / గుర్తులు:**

- ఒక అచ్చు గుర్తులనేవి మౌలిక,ప్రాథమిక మరియు బేసిక్ అచ్చు గుర్తులు. ఇవి అక్షరానికి **'అ'**, **'ఇ'** లేక **'ఉ'** అనే శబ్దాన్నిస్తాయి. వాటి శబ్దాన్ని వినటానికి, దయచేసి అచ్చు గుర్తులు కలిగి ఉన్న అక్షరాలను క్లిక్ చేయండి.

ఉచ్చారణ వినటానికి అక్షరంపై క్లిక్ చేయండి

| | | | |
|---|---|---|---|
| دُ | دِ | دَ | అరబీ అక్షరం |
| /దమ్మహ్/ | /కస్రహ్/ | /ఫత్ హ/ | ఒంటి అచ్చు పేరు |
| ఉ | ఇ | అ | ఒంటి అచ్చు శబ్దం |
| ముస్లింలోని<br><br>**'ఉ'** శబ్దం | ఇస్లాంలోని<br><br>**'ఇ'** శబ్దం | /అల్లాహ్/ లోని<br><br>**'అ'** శబ్దం | ఆ శబ్దాల్నిచ్చే కొన్ని పదాలు |

## 'జంట' అచ్చు చిహ్నాలు / గుర్తులు:

- జంట అచ్చు చిహ్నాలు, ఒంటి అచ్చు చిహ్నాలకు పొడిగింపుల వంటివి. (వీటినే అరబీలో **'తన్వీన్'** అంటారు) ఇవి ఒంటి అచ్చులకు **'న్'** అనే శబ్దాన్నిస్తాయి. దయచేసి క్రింది అక్షరాలను చూడండి. **/తన్వీన్/** అని పిలవబడే ఈ జంట అచ్చు చిహ్నాల స్థానాన్ని నేర్పడానికి **/దాల్/** అనే అక్షరం వాడబడినది. ఏ అచ్చు కొరకైనా సరే, దాని జంటరూపాన్ని సూచించటానికి **తన్వీన్** వాడబడుతుంది. జంట అచ్చు గుర్తుల ప్రత్యేక పేర్లు, అంటే **రెండు ఫత్ హాల పేరు ఫత్ హతైన్** –ً–అని కూడా క్రింద ఇవ్వబడినది. ప్రతి అచ్చుకూ, దాని ప్రత్యేకమైన జంట అచ్చు పేరు ఉన్నది. వాటి శబ్దాన్ని గుర్తించటానికి జంట అచ్చు గుర్తులున్న క్రింది అక్షరాలను క్లిక్ చేయండి.

ఉచ్ఛారణ వినటానికి అక్షరంపై క్లిక్ చేయండి

| دٌ | دٍ | دً | అక్షరం పేరు |
|---|---|---|---|
| /దమ్మతైన్/ | /కస్రతైన్/ | /ఫత్‌హతైన్/ | జంట అచ్చు పేరు |

| 'ఉన్' | 'ఇన్' | 'అన్' | జంట అచ్చు శబ్దం |
|---|---|---|---|
| బాబున్ లోని 'ఉన్' | సఫరిన్ లోని 'ఇన్' | జమిఅన్ లోని 'అన్' | ఆ శబ్దాన్ని పోలిన తెలుగు పదం |

- ఇన్షా అల్లాహ్ (అల్లాహ్ అనుజ్ఞతో) ఇంత వరకు చదువుకున్న ప్రతి అక్షరంతో పాటు ప్రతి ప్రాస్వ అచ్చు మరియు దీర్ఘ అచ్చులను రాబోయే పాఠంలో మనం అభ్యాసం చేయబోతున్నాం.

**భాగం -** 1 **2** 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18